విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 25 ఆగస్టు 2024 | 8 పేజీలు



28న రాష్ట్ర భూ సదస్సుకు తరలిరండి

– సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి పిలుపు

2

మట్టి వినాయకుడిని పూజిద్దాం

అధికారులు, ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయం అవసరం : కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు

విశాలాంధ్ర – తిరుపతి సిటీ: వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ సూచించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం వరసిద్ధి వినాయక ఉత్సావాల నిర్వహణ, నిమజ్జనం కార్యక్రమాల నిర్వహణపై ఎస్పీ సుబ్బరాయుడు, జేసీ శుభం బన్సల్, మేయర్ శిరీష, తిరుపతి మునిసిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ, నిర్వాహకులు తదితరులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకుందామని అన్నారు. తిరుపతి నగరంలో మున్సిపల్ కార్పొరేషన్, టీటీడీ సహకార సమన్వయంతో వినాయక నిమజ్జన కార్యక్రమా లు చేపట్టాలని, అందరూ సహకరించాలని అన్నారు. గజ ఈతగాళ్ల సమస్య లేకుండా మత్స్యశాఖ అధికారి వారు చర్యలు తీసుకోవాలని సూచించారు. మట్టి వినాయకుల నిమజ్జనంతో పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని కలెక్టర్ తెలిపారు. అన్నమాచార్య కీర్తనల బృందాలను టీటీడీ ఏర్పాటు చేయాలని, ఆర్చి లు, పట్టణంలో పలు ప్రాంతాల్లో, డెకరేషన్ లైటింగ్, అరటి తోరణాలు ఏర్పాటు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

2

.... అంగరంగ వైభవంగా ...

శ్రీవారి బ్రహ్మోత్సవాలు

- అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు
- భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు
- టీటీడీ ఈవో జె.శ్యామలరావు

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, పురటాసి మాసం కూడా వస్తున్నందువల్ల భక్తుల రద్దీ అత్యధికంగా ఉంటుందని టీటీడీ ఈవో జె. శ్యామలరావు చెప్పారు . అన్నివిభాగాల అధికారులు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని అధికా రులను ఆదేశించారు. అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మంలతో కలిసి టీటీడీలోని అన్ని విభాగాల అధికారులతో శనివారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఈవో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ, అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన రోజుల్లో అక్టోబరు 4న ధ్వజారోహణం ఉంటుందని, అదే రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ వేంకటేశ్వర స్వామికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. బ్రహ్మోత్సవాల ముఖ్యాంశాలు ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. గరుడవాహ నసేవ సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమవు తుంది .భక్తుల రద్దీ దృష్ట్యా తిరుమల శ్రీవారి ఆలయంలో పలు ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు చేయడం జరిగింది.సుమారు ఏడు లక్షల లడ్డూల బఫర్ స్టాక్‌ను ఉంచుకోవడం జరుగుతుంది. టిటిడి నిఘా, భద్రతా సిబ్బంది, మరియు జిల్లా పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు. గరుడసేవకు ప్రత్యేకంగా అదనపు భద్రత. నిత్యం కామన్ కమాండ్ సెంటర్ ద్వారా భద్రత పర్యవేక్షణ. వార్షిక బ్రహ్మోత్సవాల దృష్ట్యా తిరుమల, తిరుపతిలలో పలు ఇంజినీరింగ్ పనులు చేస్తున్నాం.భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలంకరణలు. వాహనసేవలు వీక్షించేందుకు మాడ వీధుల్లో గ్యాలరీలు, పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు.అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు కాటేజి దాతలకు గదుల కేటాయింపు ఉండదు.తిరుమలలో గదుల లభ్యత తక్కువగా ఉన్నందున, తిరుమలలో గదులు లభించని భక్తులు తిరుపతిలో బస చేయాలని కోరుతున్నాం. కల్యాణకట్ట, ఇతర మినీ కల్యాణ కట్టలలో క్షురకులు

2

పిఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులు

రిజిస్ట్రేషన్ చేసుకోండి

– జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర –చిత్తూరు: పిఎం విశ్వకర్మ యోజన ద్వారా లబ్ధిపొందేందుకు గ్రామ వార్డ్ సచివాలయం సి. యస్. సి సెంటర్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పీఎం విశ్వకర్మ యోజన ప్రారంభించిందని, కేవలం 5 శాతం వడ్డీకే రూ.3 లక్షల వరకు లోన్ అందించే ఈ పథకం 2023 సెప్టెంబర్ 17న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారని, ఈ స్కీమ్ ద్వారా లబ్ధి పొందేందుకు ఏ వృత్తుల వారు అర్హులు, ఎలా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సంప్రదాయ చేతి వృత్తుల వారి కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పీఎం విశ్వకర్మ యోజన అందు బాటులోకి తీసుకొచ్చిందని, ఈ స్కీమ్ 2023-24 నుంచి 2027-28 వరకు అయిదేళ్ల పాటు అమలులో ఉంటు ందని అన్నారు. గురు-శిష్య వారసత్వ పరంప రను ప్రోత్సహించి, సంప్రదాయ పని ము ట్లను, చేతులను ఉపయోగించి పని చేసే కళాకారుల కుటుంబ

2

పాఠశాలా..? ప్రమాదపు శాలా..?

- పాఠశాల ఆవరణలో విష పురుగుల సంచారం
- నీటి బావులు, డ్రైనేజీ గుంటలపై లేని మూతలు
- కాలుష్య కోరల్లో కల్లూరుకండ్రిక ప్రాథమిక పాఠశాల
- పట్టించుకోని సంబంధిత అధికారులు

2

28న రాష్ట్ర భూ సదస్సుకు తరలిరండి

విశాలాంధ్ర-తిరుపతి : గత ప్రభుత్వంలో జరిగిన భూ దందాలు భూ ఆక్రమణలపై సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగుతున్న రాష్ట్రస్థాయి భూ సదస్సుకు భూ బాధితులు అందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి పిలుపునిచ్చారు శనివారం స్థానిక బైరాగి పట్టెడులోనే సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర సదస్సు గోడపత్రికలను సిపిఐ ఆధ్వర్యంలో విడుదల చేశారు . ఈ సందర్భంగా పి.మురళి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూ దందాలు భూ సమస్యలు పరిష్కరించాలని నేటి కూటమి ప్రభుత్వం భూ దందాల పై విచారణ చేపట్టడం స్వాగతించదగిందని అన్నారు . భూములు కోల్పోయిన వారు దౌర్జన్యంగా లాగేసుకున్న భూబాధితులు ఎన్నో ఏళ్లుగా పేదల నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు రానివారు అందరు కూడా 28వ తేదీ విజయవాడలో జరిగే భూ సదస్సుకు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే శివారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ఏ రాధాకృష్ణ జె విశ్వనాథ్ పండి చలపతి నగర కార్యవర్గ సభ్యులు కే పద్మనాభరెడ్డి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఈ- సెమినార్‌లో స్విమ్స్ కార్డియోథొరాసిక్ అండ్ వాస్కులర్ సర్జరీ విభాగం వైద్యులు

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నందు కార్డియోథొరాసిక్ అండ్ వాస్కులర్ సర్జరీ విభాగం, శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శని, ఆదివారాలలో ఉదయం 9 గం.లకు శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో "ఫోకస్ మీట్ ఆఫ్ పీడియాట్రిక్స్ అండ్ కంజెనిటల్ స్పైన్ హార్ట్ సర్జన్స్ ఇండియా" అనే అంశంపై (రెండు రోజుల పాటు) సెమినార్ నిర్వహి స్తున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు.ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా.ఆర్. వి.కుమార్ మాట్లాడుతూ. రెండు రోజుల పాటు జరిగే సి.టి. సర్జరీ మరియు శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భాగంగా మొదటి రోజు శనివారం సంక్లిష్టమైన ఆపరేషన్ ఎలా చేయాలి అనే అంశాలపై నిష్ణాతులైన వైద్యులతో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించడం జరిగిందని ఈనెల 25న చిన్న పిల్లల గుండె పనితీరు ,ఆపరేషన్లను నిర్వహించే పద్ధతిని వర్క్ షాపు ద్వారా తెలియజేయడం జరుగుతుందని, దీని ద్వారా పేషంట్ కేర్ అభివృద్ధి చెందుతుందని, ఈ సెమినార్ ద్వారా స్విమ్స్, శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్ జాతీయ స్థాయిలో గుర్తింపు కూడా వస్తుందని తెలిపారు.ఈ సెమినార్ దేశంలోని దాదాపు 150 మంది ప్రతినిధులు హాజరైనట్లు, అదే విధంగా ఈ సెమినార్‌లో వైద్య పరికరాలతో కూడిన స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సెమినార్‌లో స్విమ్స్ కార్డియోథొరాసిక్ అండ్ వాస్కులర్ సర్జరీ విభాగం వైద్యులు, శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు

మట్టి వినాయకుడిని పూజిద్దాం

(మొదటి పేజీ తరువాయి) బ్లీచింగ్, శానిటేషన్, తాగు నీరు, స్టేజి, లైటింగ్ ఏర్పాట్లు, బ్యారికేడింగ్ పోలీస్ వారితో సమన్వయము చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ కు సూచించారు. నిమజ్జన కార్యక్రమం కొరకు నీటి నిల్వ తగినంత ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. వినాయక సాగర్, చెన్నాయ గుంట, దామినేడు వద్ద నిమజ్జనంలో ఎలాంటి అపశృతులు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. తుడా నుంచి షామియానా, టేబుల్ ఇతర ఏర్పాట్లు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ వారితో సమన్వయం చేసుకోవాలని సూచిం చారు. ట్రాఫిక్ సమస్య గురించి ఆర్టీసీ అధికారులు పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అంబులెన్స్‌ల ఏర్పాటు, ప్రథమ చికిత్స ఏర్పాటు ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు చెన్నాయ గుంట వద్ద కరకట్ట పరిశీలించాలని సూచించారు. కరెంట్ తీగలు సరిచేయాలని, నిమజ్జన ప్రాంతంలో జనరేటర్ ఏర్పాట్లు ఉండాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులకు సూచించారు. అన్ని పట్టణాల్లో, మండలాల్లో కూడా పోలీస్, రెవెన్యూ, మండల అధికారులు, పంచాయితీ రాజ్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో వినాయక విగ్రహ ఏర్పాట్లు, నిమజ్జన ఏర్పాట్లు సామరస్యంగా ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సుమారు 2500 విగ్రహాలు ఏర్పాటు కానున్నాయని పండుగ వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, అధికారులు అప్రమత్తంగా బాధ్యతగా వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు.ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ.. వినాయక సాగర్‌లో తగినంత నీరు ఉండేలా చూసుకోవాలని, శానిటేషన్, క్లోరినేషన్, పారిశుధ్యం చక్కగా ఉండాలని అన్నారు. నీటిలో బ్యారికేడింగ్ పక్కాగా ఏర్పాటు ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. విగ్రహాల నిమజ్జనం రూట్ వారీగా వారికి డేట్, టైం కేటాయించి సక్రమంగా జరిగేలా చూడాలని అన్నారు. మేయర్ మాట్లాడుతూ.. దాదాపు రెండు దశాబ్దాలుగా శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ వారి సహకారంతో మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్, అధికారులు, అందరు జిల్లా అధికారులు పూర్తి సమన్వయంతో సజావుగా నిర్వహించాలని కోరారు. ఈ సారి కూడా పర్యావరణ హిత వినాయకుల ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలిపారు. మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ సమన్వయంతో వినాయక మహోత్సవాల ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.ఎస్పీ మాట్లాడుతూ.. వినాయక మహోత్సవ కమిటీ నిర్వహణ, నిమజ్జన కమిటీలతో సమన్వయంతో పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగిల్ విండో విధానంలో ఫైర్, విద్యుత్, పోలీస్, మునిసిపల్ తదితర అధికారులు ఒకే వేదిక లో కూర్చునేలా ఏర్పాటుతో పర్మిషన్లు త్వరితగతిన ఇచ్చేలా ఇవన్నీ విగ్రహాల ఏర్పాటుకు రెండు మూడు రోజులు ముందే ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి మంటపానికి బాధ్యుల వివరాలను ముందుగా తీసుకుంటామని, రాత్రి 10 నుంచి ఉదయం 6 వరకు ఎలాంటి మైక్, సౌండ్ సిస్టం, డీజే వాడరాదని అన్నారు. మండపాలలో భక్తి పాటలు మాత్రమే ప్లే చేయాల్సి ఉంటుందని, ఇతర పాటలు ఉండరాదని కోరారు. క్రేన్ ఏర్పాటు ఉండాలని, వాహనాలు మధ్యలో పాడైతే వాటిని రిపేర్ చేయడానికి తగినంత మంది మెకానిక్ లు అం దుబాటులో ఉండేలా రవాణా శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. సమా వేశ ప్రారంభానికి ముందు వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ నిర్వాహ కులు మాట్లాడుతూ పలు అంశాలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వారు మాట్లాడుతూ పార్వతీ పుత్ర పర్యావరణ మిత్ర అనే కార్యక్రమం ద్వారా మట్టి వినాయకుల తయారీ, వాటిని మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వినాయక సాగర్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రతిసారీ జరుగుతుందని, అలాగే చుట్టూ ప్రక్కల మూడు చెరువులలో కూడా చుట్టు ప్రక్కల ప్రాంతాల వారు నిమజ్జనం చేస్తారని, 3, 5 రోజులు, 9 రోజులు, 11 రోజులు లో నిమజ్జనం జరుగుతాయని, ఎక్కువ శాతం 3 రోజులకు నిమజ్జనం చేస్తారని, అన్ని శాఖలు సహకరించాలని కోరారు. సమావేశంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, నాగభూషన రావు, తుడా సెక్రెటరీ వెంకట నారాయణ, ఆర్టీఓ రవి శంకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ప్రతినిధులు సామంచి శ్రీనివాస్, భాను ప్రకాష్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, ఆర్సీ మునికృష్ణ, మాగంటి గోపాల్ రెడ్డి, గుండాల గోపి నాథ్, అజయ్ పాల్గొన్నారు.

ప్రమాదపు శాలా..?

విశాలాంధ్ర - దొరవారిసత్రం: బడి గుడితో సమానం అంటారు. కానీ గుడిపై చూపే ప్రత్యేకత బడిపై ఎందుకు చూపరో అర్థం కావడం లేదు. పిల్లల భవిష్యత్‌కు పునాది వేసేది బడి. ఓవైపు ప్రాథమిక పాఠశాల, మరోవైపు నోరులేని పసిపిల్లల అంగన్వాడీ కేంద్రం. పాఠశాల ఆవరణం అంతా రాళ్ల రప్పలు, పిచ్చి మొక్కలతో నిండిపోయింది. ఈ పిచ్చి మొక్కలలో విష పురుగులు సంచరిస్తున్నా యి. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఈ పాఠశాల దర్శనమి స్తోంది. విద్యార్థులకు చాలీచాలని గదులు.. ఉన్న ఈ గదులు వివిధ వస్తువులతో నిండిపోయి ఉన్నా పట్టించుకునే వారే కరువయ్యారు.

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలోని కల్లూరు కండ్రిగ ప్రాథమిక పాఠశాల ప్రమాదపు శాలగా ఉన్నా అధికారులు గానీ, పాలకులు గానీ కన్నెత్తి చూడడం లేదన్నారు. 1 నుండి 5వ తరగతి వరకు ఇక్కడ విద్యార్థులకు తరగతులు ఉన్నాయి. గత ప్రభుత్వంలో మనబడి నాడు నేడు క్రింద మంజూరు చేసిన నిధులతో నిర్మించిన ఆర్వో వాటర్ ట్యాంక్, మరుగుదొడ్ల నిర్మాణ పనులు, వంట గది నిర్మాణ పనులు అసంపూర్తిగా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లు ఉన్నాయి. ఉన్నది ఒక పాఠశాల అందులో ఉన్న హాల్ మొత్తం పలు రకాల వస్తువులతో నిండిపోయింది. పాఠశాల చుట్టూ ప్రహరీ ఉన్నా అందులో పిచ్చి మొక్కలు, రాళ్లు రప్పలు ఎక్కడ పడితే అక్కడ ఉండడంతో విష పురుగులు అక్కడ సంచరిస్తున్నాయి. ప్రాథమిక పాఠశాలతో పాటు అక్కడే నోరు లేని చిన్నారులు ఉన్న అంగన్వాడీ కేంద్రం కూడా ఉంది.

అడుగు అడుగున్న పొంచి ఉన్న ప్రమాదం..

ఈ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్ కోసం ఏర్పాటు చేసిన నీటి సంపు (నీటి బావి) తవ్వి అలాగే వదిలేశారు. దీనికి తోడు మరుగుదొడ్ల కోసం సిమెంట్‌తో ఏర్పాటు చేసిన లోతైన సెప్టిక్ ట్యాంకులకు ఎలాంటి మూతలు ఏర్పాటు చేయకపోవడంతో పిల్లలు ఆడుకుంటూ ఆదమరిస్తే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పిల్లల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. త్రాగు నీటి కోసం ఏర్పాటు చేసిన ఈ నీటి సంపులలో నీరు వదలడంతో దోమలు విపరీతంగా ఈ గుంటలో ఉన్నాయి. ఈ మురికి నీళ్ల దుర్వాసనతో పిల్లలు రోగాల బారిన పడుతున్నారు. డీవీసత్రం మండలంలోని నేతాజీ నగర్, నెలబల్లి తదితర గ్రామాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో తాగు నీటి సౌకర్యాలు కూడా లేవని పలువరు అంటున్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి) నిరంత రాయంగా భక్తులకు సేవలందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి, అదనపు సిబ్బంది ఏర్పాటు.మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, కంపార్ట్‌మెంట్లు, క్యూలైన్లలో అన్నప్రసాదం, పాలు, అల్పాహారం వితరణ.తిరుమలలోని అశ్వని ఆసుపత్రి, వైకుంఠం క్యూకాంప్లెక్సుల్లోని వైద్య కేంద్రాలు, డిస్పెన్సరీలతోపాటు పలు ప్రథమ చికిత్స కేంద్రాలు, మొబైల్‌క్లినిక్, అంబులెన్సులు ఏర్పాటు.4,000 మంది శ్రీవారి సేవకులు, తిరుమలలోని అన్ని విభాగాల్లో భక్తులకు సేవలందిస్తారు.శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా వాహనసేవల ప్రత్యక్ష ప్రసారం. ఫొటో ఎగ్జిబిషన్, ఫలపుష్ప ప్రదర్శనశాల, ఆయుర్వేద, శిల్ప ప్రదర్శనశాలలు ఏర్పాటు.టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఇతర ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుండి కళాబృందాలతో వాహనసేవల్లో ప్రదర్శనలు. అక్టోబరు 8న గరుడసేవ సందర్భంగా ఘాట్ రోడ్లలో ద్విచక్రవా హనాల రాకపోకల రద్దు.అలిపిరి పాత చెక్‌పోస్టు, శ్రీవారిమెట్టు వద్ద ద్విచక్రవాహనాల పార్కింగ్ ఏర్పాటు.జిల్లా, పోలీస్ యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు చక్కటి సేవలందించేందుకు టిటిడిలోని అన్ని విభాగాలు సిద్ధమవు తున్నాయని వివరించారు. అంతకుముందు ఈవో ఇంజినీరింగ్ పనులు, అన్నప్రసాదం, దర్శనం, వసతి, పోలీసు, కళ్యాణకట్ట, రవాణా, హెచ్‌డిపిపి, ఉద్యానవనం, వైద్యం, ఆరోగ్యం, శ్రీవారి సేవకుల సమన్వయంతో టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగం భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. సివి అండ్ ఎస్వో శ్రీధర్, ఎఫ్ఎసిఏవో బాలాజి , సిఈ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, వివిధ శాఖాధిపతులు, పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి) ఆధారిత వృత్తు లను బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశంగా ప్రభుత్వం తెలిపిందన్నారు. చేతి పనుల వారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం, వారిని దేశీయ, గ్లోబల్ మార్కెట్ తో అనుసంధానించడం ఈ స్కీమ్ వెనుకున్న మరో ముఖ్య ఉద్దేమని ప్రకటించిందన్నారు.

రేపు ఎంజీఎంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి పట్టణ శివారులో గల ఎంజీఎం ఆస్పత్రిలో ఈ నెల 26వ తేదీ సోమవారం ఉదయం 8 నుంచి మధ్యా హ్నం 2గంటలకు మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఆస్పత్రి యాజమాన్యం తెలిపారు. ఈ మేరకు వారు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దాతలు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 08578-2999972 లేదా 7288877300 లేదా 7288877308 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

వెంకయ్యస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం రామచంద్రాపురం సమీపంలో వెలసిన భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు పురస్క రించుకుని శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు పీజే చంద్రయ్యశెట్టి ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. ఆరాధనో త్సవం పురస్కరించుకుని వెంకయ్యస్వామికి వివిధ రకాల అభిషేకాలు, పూజలు నిర్వ హించారు. ఈ వేడుకకు ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తులసి, వల్లం గోపి, సుబ్బారావు, కుందా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీఐ తిమ్మయ్యకు సన్మానం

విశాలాంధ్ర-తొట్టంబేడు: బుచ్చినాయుడు కండ్రిగ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సీఐ తిమ్మయ్యను శనివారం శ్రీకాళహస్తిలో తెలుగు దేశం పార్టీ నేతలు సన్మానం చేశారు. అదేవిధంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నిష్పక్షపాతంగా శాంతిభద్రతలు పరిరక్షించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ సుబ్బు, విరుపాక్షపురం బూతు ఇంచార్జ్ సాలి రాజా, గుండేలిగుంట పంచాయతీ కొత్త కండ్రిగ యూత్ లీడర్ తొండు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండవ పట్టణ సీఐకి సన్మానం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సి.వెంకటేశ్వర్లును శనివారం తెలుగుదేశం పార్టీ నేతలు సన్మానించారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేయడంతో పాటు శుభాకా ంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు సుబ్బయ్య, జిలానీ బాషా, షేక్ కరీమ్, సిద్ధులయ్య, తదితరులు పాల్గొన్నారు.

మురికి కాల్వల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో మురికి కాలువల నిర్మాణాలను వెంటనే చేపట్టాలని చిత్తూరు జిల్లా సిపిఐ కాదు నాగరాజు డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థ అధికారులు చిత్తూరు వీధుల్లో ఉన్నటువంటి మురికి కాలువలలో పూడిక మట్టిని తీయడం సంతోషం తగ్గ విషయమని, సిపిఐ పార్టీకి ఎలాంటి అభ్యంతరం కాదన్నారు.కానీ నగరపాలక సంస్థకు సంబంధించిన అధికారులు మురికి కాలువల్లో పూడిక మట్టిని తీసి వేసే పేరుతో అన్ని వర్గాల వ్యాపారస్తులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు . జెసిబి తో బండరాయిని తీసివేసి కాలువలో ఉన్నటువంటి మట్టిని పూర్తిగా తీసివేసిన తర్వాత కాల్వ పై ఉన్నటువంటి బండను వేయకపోవడంతో ఇతర మండలాల నుంచి వస్తున్నటువంటి గ్రామీణ ప్రజలు షాపుల్లో సరుకు కొనడానికి వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు కాలువలను పడిపోయే ప్రమాదమే కాకుండా కాలువలో ఉన్నటువంటి దోమలు కీటకాలు తద్వారా ప్రజలకు అనారోగ్యానికి గురై ప్రమాదం అవకాశం ఉందని వాపోయారు. చిత్తూరు నగర పాలక సంస్థ అధికారులు మంచి పనులు చేస్తున్న ప్రజల్లో విమర్శలకు దారినివ్వకుండా ఒకటి తరువాత ఒకటి క్రమ పద్ధతిలో పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు ఒక్కొక్క వీధిలోని మురికి కాలువలోని మట్టిని పూడిక తీస్తూ దాన్ని భద్రపరుస్తూ మరొక ప్రాంతానికి వెళ్లాలి తప్ప అన్ని ప్రాంతాల్లో కాలువలని జెసిపిల ద్వారా బండలను తీసివేయడం వల్ల ఎక్కువ వ్యాపారిస్తులకు ఆటో ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉన్నదని దీన్ని గమనించి అటు వ్యాపారస్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కాలువలోని మట్టిని పూడికను తీసివేసి వెంటనే కాల్వ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఎంజీఎం గ్రూప్ చైర్మన్‌కు అభినందనలు

- న్యాయమూర్తి ధర్మారావు దంపతులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడుకి జడ్జి ధర్మారావు దంపతులు అభినందనలు తెలియజేశారు. శ్రీకాళహస్తి ఎంజీఎం స్కూల్ నందు జడ్జి ధర్మారావు కుమారుడు నిహాంత్ సెకండ్ క్లాస్ చదువుతున్నాడు. శ్రీకాళహస్తి నుంచి అనకాపల్లి కి బదిలీ అయిన సందర్భంలో జడ్జి ధర్మారావు దంపతులు మర్యాదపూర్వకంగా ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తి పట్టణంలో 10 ఎకరాల పచ్చని చెట్ల మధ్య ఎంజీఎం స్కూల్‌ని స్థాపించి, వచ్చే విద్యా సంవత్సరం నుంచి సిబిఎస్ఈ స్కూల్ ని ప్రారంభి స్తున్నందుకు, ఈ ప్రాంత ప్రజల అవసరాలకై వైద్యం కొరకు హాస్పిటల్ ని స్థాపించి, శివ భక్తులకు ఎంజీఎం హెూటల్ నిర్మించి, ఎంజిఎం పరిశ్రమను ఏర్పాటు చేసి వందల మందికి ఉపాధి అవకాశాలు కల్పించి జన్మభూమికి సేవ చేస్తున్నందులకు ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడుని ప్రత్యేకంగా అభినందించారు

చిత్తూరు డిఎస్పీ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - చిత్తూరు : చిత్తూరు సబ్ డివిజన్ డిఎస్పీగా టి.సాయి నాథ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సాధారణ డిఎస్పీల బదిలీలో భాగంగా నెల్లూరు మహిళా స్టేషన్ డి.ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్న డిఎస్పి చిత్తూరు సబ్ డివిజన్ డిఎస్పీగా బదిలీపై వచ్చి శనివారం డి.ఎస్పీ కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన తర్వాత జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చెందోలను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

విశాలాంధ్ర- తొట్టంబేడు: తొట్టంబేడు మండలం తాటిపర్తి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న ఫర్మ్‌లేషన్ పాండ్ పనులను శనివారం డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాస ప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు. కూలీ గిట్టుబాటు అయ్యే విధంగా పనులు చేయాలని వారికి సూచించారు. జాబ్ కార్డు దారులు ప్రతి ఒక్కరూ వంద రోజులు పని చేయాలని కోరారు. ఈయన వెంట సహాయ పథక సంచాలకులు శ్రీనివాసప్రసాద్, ఏపీవో సుజాత, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులు తల్లిదండ్రులతో సమానం

- చిన్నారిని ఆశీర్వదించిన వృద్ధులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం మండలం సిడి కండిగా గ్రామానికి చెందిన దాసరి గణేష్ వనజ కుమార్తె దాసరి లోహిత్య పదవ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వృద్ధాశ్రమంలో శనివారం అన్నదానం, సీట్లు,పండ్లు, చాక్లెట్లు వృధాకు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది వృద్ధులకు అన్నదానం చేయడం జరుగుతుందని గణేష్ పేర్కొన్నారు. వృద్ధులు తల్లిదండ్రులతో సమానంగా చూసుకోవాలన్నారు. చిన్నారి లహిత్యాను వృద్ధులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందస్వామి,చిన్న కుప్పారెడ్డి, నడిపి రెడ్డి,శ్రీనివాస యాదవ్,కె రవి,కె.రమేష్, నరేష్,బాలకృష్ణ రెడ్డి,రాస్ పర్యవేక్షకులు ప్రకాష్ వృద్ధులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర- చిత్తూరు : విశాఖపట్నం మహానగరంలో సెప్టెంబర్ నెల 1,2,3 వ తేదీల్లో ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలు జయప్రదం కాంక్షిస్తూ చిత్తూరు నియోజకవర్గం ఏఐటీయూసీ నాయకత్వంలో గోడ పత్రికలును విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐటియుసి చిత్తూరు నియోజకవర్గ కార్యదర్శి దాసరి చంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం మహానగరంలో ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనలు సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో గురజాడ కళాక్షేత్రం స్టీల్ ప్లాంట్ నందు జరుగుతున్నట్లు తెలిపారు ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనలకు ఏఐటియుసి జాతీయ నాయకులు, 29 రాష్ట్రాల నుండి ప్రతినిధులు నాయకులు, ప్రతినిధులు కార్మికులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనంలో కార్పొరేట్ సంపదను పంపిణీ చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, సొంత గనులు కేటాయించాలని,4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు నిర్ణయించాలని, కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్లు అంగన్వాడి, ఆశ ,మిడ్ డే మీల్స్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేయనున్నారు ఏఐటియుసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జాతీయ సమితి సమ్మేళనలు జరుగుతున్న సందర్భంగా ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘాలు సంఘటిత ,అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం ఈ సమ్మేళన చర్చించి భవిష్యత్తు కార్య చరణ రూపొందించుకోనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు నాగరాజు నేతలు విజయ్ కుమార్ రమాదేవి ,రఘు తదితరు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో పులిపోషితకు ప్రథమ స్థానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి ఐఐటి ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన చిత్రకళ పోటీల్లో ఎంజీఎం పాఠశాల విద్యార్థిని పులి పోషితకు ప్రథమ స్థానం లభించింది. ఈ పోటీల్లో రాష్ట్రం నలుమూలలకు చెందిన సుమారు 60 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో శ్రీకాళహస్తి ఎంజీఎం పాఠశాలలో చదువుతున్న పులి పోషిత ప్రథమ స్థానం సాధించింది. పులి పోషితకు ప్రథమ స్థానం రావడం శ్రీకాళహస్తికే గర్వకారణమని ఆ బాలిక తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పోషితను ప్రోత్సహించిన ఎంజీఎం యాజమాన్యానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

శ్రీకాళహస్తి గ్రామీణ సీఐకి సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి గ్రామీణ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రవి నాయక్ ను శనివారం తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా సన్మానం చేశారు. శ్రీకాళహస్తి గ్రామీణ పోలీసు స్టేషన్ లో ఈ సన్మానం జరిగింది. శ్రీకాళహస్తి మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నేతలు ఈ సందర్భంగా ఆయన్ను కోరారు. ఇందుకు తమవంతు సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపుగున్నేరి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, జడ్పీటీసీ కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, టీఎంపీ కండ్రిగ మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అశ్లీలతకు అడ్డుకట్ట వేస్తేనే మహిళలకు రక్ష

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సామాజిక మాధ్యమాల్లో నిత్యం దర్శనమిస్తున్న అశ్లీలతకు అడ్డుకట్ట వేస్తేనే సమాజంలో మహిళలకు రక్షణ ఏర్పడుతుందని క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ఫౌండర్ కే. సుందర్ రాజన్ అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు అకాడమీ కార్యాలయంలో శనివారం మహిళలపై లైంగిక దాడులు, సామాజిక మాధ్యమాల్లో అశ్లీలతపై క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సుందర్ రాజన్ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులను ఒకసారి పరిశీలిస్తే 2005లో సామాజిక మాధ్యమాల ప్రారంభం నుంచి అధికమయ్యాయని తెలిపారు. సోషల్ మీడియా, మొబైల్ ఫోన్లలో వస్తున్న అశ్లీల దృశ్యాలు, సమాచారం కారణంగా ప్రస్తుతం మహిళలపై ప్రస్తుతం లైంగిక దాడులు మరింత పెరిగాయన్నారు. పసికందుల నుంచి పండు ముదసళ్ల వరకు అత్యాచారాలకు గురయ్యారంటూ అందుకు సంబంధించిన ఘటనలను ఉదహరించారు. అదేవిధంగా కలకత్తా, శ్రీకాళహస్తి ఘటనలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. మహిళల భద్రతకవసరమైన చట్టం, సామాజిక మాధ్యమాల్లో అశ్లీలతను అరికట్టడానికి 15 రోజుల ఉద్యమం చేస్తున్నామనీ, దేశ ప్రధానిని కలిసి విన్నవించునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్వర్ బాషా, మీర్జాన్ సాహెబ్, ఇస్మాయిల్, కరీముల్లా, రఫాయేళ్, రమేష్, భాస్కర్, దేవ సహాయం, కోగిల ధర్మయ్య, కొండయ్య, యోహాన్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ నేత వంశీకృష్ణనాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం వెలంపాడుకు చెందిన తెలుగుదేశం పార్టీ యువనేత వంశీకృష్ణ నాయుడు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వెలంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యా యులకు శుభదిన భోజనం ఏర్పాటు చేశారు. వంశీకృష్ణ నాయుడు విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు చేసుకున్నారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ బూత్ కన్వీనర్ మోటుపల్లి అమర్నాథ్ నాయుడు, వల్లూరు భక్తవత్సల నాయుడు, కిలారి మోహనకృష్ణ, కిలారి వాసు, హరి యాదవ్, చెంచయ్య యాదవ్, శ్రావణ్ రాయల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు అందజేత

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని పూలతోట జిల్లా ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం బయోజెమ్ ప్రగతి పురుగు మందుల కంపెని ప్రతినిధులు 25 వేల రూపాయిల నగదును అందజేశారు. పాఠశాలలో మెరిట్ సాధించిన 10వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2,500 చొప్పున 10 మందికి గాను 25 వేల రూపాయిలను అందించారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ నరసింహారెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు రెండో పట్టణ సిఐగా శ్రీనివాస్

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రెండో పట్టణ సిఐగా శ్రీనివాస్ శనివారం గూడూరు రెండో పట్టణ పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీల్లో భాగంగా గుంటూరు విఆర్ నుండి బదిలీ పై గూడూరు రెండో పట్టణ సిఐగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పని హెచ్చరిం చారు. శాంతి భద్రతలకు విఘాతం కలిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. నేరాల నియంత్రణకు కృషి చేస్తామన్నారు.

సహాయ పౌర సంబంధాల అధికారిగా గోపి

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: తిరుపతి జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ కార్యాలయంలో సహాయ పౌర సంబంధాల అధికారిగా గోపి శనివారం బాధ్యతలు చేపట్టారు. కడప జిల్లా ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో సీనియర్ సహాయకులు గా పని చేస్తున్న గోపికి సహాయ పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి లభించింది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం గోపి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు.

అండగా ఉంటాం.. ఆందోళనపడొద్దు

విశాలాంధ్ర-వెంకటగిరి: అభివృద్ధిని విస్మరించి దాడులను ప్రోత్సహిస్తోంది టీడీపీ వర్గీయులు వైఎస్సార్సీపీ శ్రేణులను టార్గెట్ చేస్తూ వ్యక్తిగత ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారని తిరుపతి జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇలా ఐదేళ్లలో మనం ఎప్పుడూ దౌర్జన్యాలు చేయలేదు అంటూ వెంకటగిరి మున్సిపాలిటీ, రూరల్, డక్కిలి, బాలాయపల్లి మండలాలకు చెందిన వైస్సార్సీపీ శ్రేణులు వాపోతుంటే, అధైర్య పడొద్దని.. టీడీపీ దుర్మార్గాలను న్యాయస్థానాల ద్వారా ధైర్యంగా ఎదుర్కొందామని నేదురుమల్లి భరోసా కల్పించారు. మీకు అండగా నిలుస్తా.. ఆందోళన పడొద్దు. అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. శనివారం ఆయన వెంకటగిరిలోని నేదురుమల్లి బంగ్లాలో పార్టీ శ్రేణులు, నాయకులతో ఆయన మమేకమయ్యారు. నాయకులను ఆయన పేరుపేరునా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నేదురుమల్లిని కలిసినవారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య, కౌన్సిలర్లు ఆరి శంకరయ్య, కె.కళ్యాణి, పి.లక్ష్మి, మాజీ కౌన్సిలర్ రొంటాల చిన్నా, నాయకులు వి.కార్తికరెడ్డి, పి.జగన్మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, కె.రాజారెడ్డి, రాజారెడ్డి, సదా రెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, సురేంద్ర, ప్రభాకర్ బాబు, బాబి, భాస్కర్ రెడ్డి, చింతపట్ల, మురళి, యస్ ధాన్ని తదితరులు ఉన్నారు.

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి: ఎమ్మెల్యే నెలవల

విశాలాంధ్ర-దొరవారిసత్రం: తెలుగుదేశం పార్టీ తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సూళ్లూరు పేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. శుక్రవారం దొరవారిసత్రం మండల పరిధిలోని వెదురుపట్టు గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఎమ్మెల్యే విజయ శ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 87 రకాల పనుల అనుసంధానంతో ప్రజలకు ఉపయోగపడే పనులు చేసుకోవాలన్నారు. అదేవిధంగా దీవిసత్రం మండలానికి ఎన్ఆర్‌జీఎస్ పథకం ద్వారా సీసీ రోడ్ల నిర్మాణానికి కోటి 40 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో పేదరికం నిర్మూలించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే విజయశ్రీ అన్నారు. అనంతరం గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. వీరితోపాటు సూళ్లూరుపేట ఏడీపి అనిత, తహసీల్దారు శైల కుమారి, డిటి గోపిరెడ్డి, వ్యవయాధికారిణి జ్యోతిమైయి, టిడిపి మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ మధుసూధన్ రెడ్డి, టిడిపి నాయకులు పాముంజ శ్రీనివాసులు నాయుడు, మనోహర్ రెడ్డి, జక్కరయ్య, షబీర్, ఎంపీడీవో రఘురామయ్య, ఇట్లగుంట రత్నయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

22 పంచాయతీలలో గ్రామసభలు..

దొరవారిసత్రం మండల పరిధిలోని 22 పంచాయతీలలో గ్రామసభలను ఆయా పంచాయతీల్లో తెదేపా నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేయాలని అధికారులు సూచించారు. అందులో భాగంగా ప్రతి గ్రామంలో అత్యవసరమైన పనులను చేయుటకు తీర్మానం చేశారు.

ప్రజలందరికీ అందుబాటులో మానవత సేవలు

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తిరుపతి ప్రజలకు సేవలు అందించడానికి ముందుకొచ్చిందని మానవతా సంస్థ డైరెక్టర్లు మాధవ నాయుడు, సుకుమార్ రాజు తెలిపారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మానవత సంస్థ 2004లో ప్రారంభమైనదని ఇప్పటివరకు దాదాపు 60 వేల మందికి పైగా ఇందులో సభ్యులు ఉన్నారని తెలియజేశారు. ప్రమాదాలలో ఎవరైనా గాయపడి నట్లయితే వారిని వైద్యశాలలకు తరలింపు, చికిత్సలు అందజేస్తున్నామన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణ, రక్తదానం, ఉచిత మార్చురీ, ఫీజర్లు, ఉచిత వైద్య శిబిరాలు కూడా అందుబాటులోకి తెచ్చి సేవలందిస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే భాగంగానే ఆదివారం సాయంత్రం స్థానిక కొండారెడ్డి రాయలసీమ కళాశాలలో.. మానవత సంస్థ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ హబ్ సెంటర్

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ హబ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి లోకనాథం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0 ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతను గుర్తించి ఆయా ప్రాంతాల్లోని పరిశ్రమలకు కావలసిన నైపుణ్యాలకు అనుగుణంగా శిక్షణ, ఉపాధి అవకాశాలను కల్పించనున్నారు. ఇందులో భాగంగా ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాలను స్కిల్ హబ్ సెంటర్‌గా ఎంపిక చేశారు. ఈ స్కిల్ హబ్‌లో అసిస్టెంట్ టెక్నీషియన్ కంప్యూటర్ హార్డ్‌వేర్ కోర్సులో 210 గంటల పాటు శిక్షణ ఇస్తారు. ఇందుకు పదో తరగతి, ఆపైన పాసైన వారు అర్హులు. ఆసక్తి ఉన్నవారు https://forms.gle/sALBXR9bPGrJ3YqV9 లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. వివరాలకు 90009 57055ను సంప్రదించవచ్చు.

ప్రతి ఒక్కరూ అంతరిక్ష విశేషాలను తెలుసుకోవాలి

విశాలాంధ్ర-గూడూరు: అంతరిక్ష విశేషాలను ప్రతి ఒక్కరు తెలుసుకునేందుకు అలాగే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా పిల్లలను తీర్చిదిద్దేందుకు భారత ప్రభు త్వం అంతరిక్ష దినోత్సవం సందర్భంగా వారోత్స వాలు నిర్వహిస్తుందని భారత ప్రభుత్వ సమాచారం మంత్రిత్వశాఖ క్షేత్ర ప్రచార అధికారి నాగసాయి సూరి తెలిపారు. జాతీయ అంతరిక్ష దినోత్సవ సందర్భంగా గూడూరు పట్టణంలోని రమణమ్మ మహిళా కళాశాలలో భారత ప్రభుత్వం ఫోటో ఎగ్జిబిషన్ 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా రెండో రోజు స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి విద్యార్థినీలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచారం మంత్రిత్వ శాఖ క్షేత్ర ప్రచార అధికారి నాగసాయి సూరి మాట్లాడుతూ చంద్రయాన్ ప్రయోగం సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆగస్టు 23వ తేదీ భారత ప్రభుత్వం అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటుందని తెలిపారు. మొదటి అంతరిక్ష దినోత్సవ సందర్భంగా గూడూరులోని డిఆర్‌డబ్ల్యు మహిళా కళాశాలలో మూడు రోజుల పాటు ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. దీని ద్వారా అంతరిక్ష విశేషాలు, శాస్త్రవేత్తల పరిశోధనలు ప్రతి ఒక్కరు తెలుసుకునేం దుకు అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను తీసుకువచ్చి ఎగ్జిబిషన్ తిలకించాలని కోరారు. అనంతరం గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే శాస్త్ర, సాంకేతికతపై అవగాహన పెంపొందించు కోవాలన్నారు. అంతరిక్ష విశేషాల పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

నీ నవ్వుతో ప్రజల్లో నవ్వుల పాలవుతున్నావ్ జగన్!

- వైసీపీ చేయలేని వాటిని కూటమి చేస్తోంది
- ఎన్డీఏ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత జగన్‌కు లేదు
- మాజీ సీఎం జగన్‌పై టీడీపీ నేతల విమర్శలు



విశాలాంధ్ర-తిరుపతి సిటీ: విశాఖపట్నం అచ్యుతాపురంలో జరిగిన భారీ ప్రమాదంలో మృతులకు కోటి రూపాయలు, క్షతగాత్రులకు 50 లక్షల రూపాయలు ప్రకటించిన కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లేదని టీడీపీ అనుబంధ విభాగాల నాయకులు విమర్శించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శనివారం టీడీపీ అనుబంధ సంస్థల నాయకులు సురేందర్ నాయుడు, ఆముదాల తులసి రామ్, కరాటే చంద్ర, విశ్వనాథ్, శ్రీరాములు, జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గత 5 ఏళ్లలో ఏపీని నిలువునా దోచేసి ముంచేసిన జగన్‌కు చంద్రబాబును విమర్శించే అర్హత లేదన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో ఎన్డీఏ పాలన ఏర్పడి మూడు నెలలు కూడా కాకముందే విమర్శలు చేయడం జగన్‌కే చెల్లిందని మండిపడ్డారు. వైసీపీ ఖాళీ చేసిన ఖజానాతో జనం మెచ్చే పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఎమ్మెల్సీ అనంతబాబును పదవి నుంచి అనర్హుడుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత వైసీపీ పాలనలో ఎల్జీ పాలిమర్స్ పరిశ్రమలో ప్రమాదం జరిగితే బాధితులకు జగన్ ఎంత వరకు న్యాయం చేశారని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీకొట్టారని.. ఇలాగే శవాల దగ్గర శవ రాజకీయాలు చేస్తూ మీడియా ముందు నవ్వితే ప్రజల ముందు జగన్ నవ్వుల పాలు అవుతారని విమర్శించారు. జగన్ శవరాజకీయాలు కొనసాగితే జనం మరోసారి రాజకీయ సమాధి కడతారని హితవు పలికారు.

శ్రీ చైతన్యలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-చంద్రగిరి: స్థానిక చంద్రగిరిలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు జమీల్ భాషా మాట్లాడుతూ కృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. కారణజన్ముడు దుష్టశిక్షణ శిష్టరక్షణ కోసం జన్మించిన కృష్ణుడుని అందరూ భక్తిశ్రద్ధలతో పూజించాలని చెప్పారు. ఈ సందర్భంగా కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో విద్యార్థులు వచ్చిన తీరు బృందా వనాన్ని తలపించింది. ఏజిఎమ్ సురేష్ విద్యార్థులకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలను తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్లు కొట్టే కార్యక్రమం చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జైన్ పురుషోత్తమ్, రత్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-పాకాల: స్థానిక పట్టణంలోని స్కై లైన్ ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో నృత్య ప్రదర్శన చేశారు. అనంత రం ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ పాలకూరి నాగేంద్ర శ్రీ కృష్ణాష్టమి విశిష్టతను, కృష్ణుడి గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సామాజిక సేవకు గౌరవం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రాజకీయాలలో నైతిక విలువలను అనుసరిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తిరుపతి రూరల్ మండలం, పుదిపట్ల పంచాయతీ సర్పంచ్, తెలుగు దేశం పార్టీ నేత, బడి సుధా యాదవ్ సేవలను గుర్తించిన బెంగళూరులోని భారత్ విర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్ ప్రధానం చేసింది.ఛైర్మన్ ఎం.ఎం.అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమాండర్ ఇన్ ఆర్మీ చీఫ్ కౌశిక్ విశాల్ హాజరయ్యారు.యూనివర్సిటీ డీన్ స్వామి నాథన్ ఈ సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు. 20 ఏళ్ల క్రితం మాజీ మంత్రి గల్లా అరుణకుమారి ఆశీస్సులతో రాజకీయ రంగప్రవేశం చేసి జిల్లా అధికారయంత్రాంగం, ప్రజా ప్రతినిధుల ప్రోత్సాహంతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. సేవలను గుర్తించి ప్రోత్సాహంగా బెంగళూరులో తనకు డాక్టరేట్ అందజేశారు. ఈ ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకు వెళ్తాను.నా సేవలను గుర్తించి భారత్ విర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్ ప్రధానం చేయడం గర్వంగా ఉంది. చంద్రగిరి ప్రజలకు మరింత సేవ చేసేందుకు ఈ డాక్టరేట్ సర్టిఫికెట్ నాలో మనోధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపిందని బడి సుధా యాదవ్ అన్నారు.

కృష్ణాష్టమి వేడుకలకు ఆహ్వానం

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: తుడా ఇందిరా మైదానంలో ఈనెల 26వ తేదీ ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటలు వరకు కృష్ణాష్టమి వేడుకలు తిరుపతిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు యాదవ సంఘ సభ్యులు రాజేష్ యాదవ్, అన్న అనిత యాదవ్, శంకర్ యాదవ్ తెలిపారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శనివారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. శ్రీకృష్ణుని జన్మస్థలమైన.. ద్వారకాలోని మధుర ఆలయ నమూనాను సినీ తరహాలో భారీ సెట్టింగ్ ఏర్పాటు చేసి తిరుపతి ప్రజలకు కనువిందు చేయనున్నామన్నారు. కృష్ణ నామ, భగవద్గీత, పారాయణం పాదయాత్ర, అన్న ప్రసాదాలు వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, సాయంత్రం పలు సాంస్కృతి కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతిలోని ఆరు నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలు రాధాకృష్ణుల వేషధారణలతో రావలసి ఉందని పిలుపునిచ్చారు. సాయంత్రం నాలుగున్నర గంటలకు ఉట్టి మహోత్సవం ఏర్పాటు చేస్తున్నామని, కార్యకర్మంలో పాల్గొన్న చిన్న పిల్లలకు మూడు గ్రాముల ఉంగరాన్ని బహుకరిస్తున్నట్లు వారు తెలియజేశారు. విలేకరుల సమావేశంలో శీను యాదవ్, కృష్ణ యాదవ్, ఉదయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జువెనల్ హెూమ్ సూపరిండెంట్‌ను అరెస్ట్ చేసి విచారణ చేయాలి

ఏఐఎస్ఎఫ్, మహిళా సంఘాలు డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి : స్థానిక తిరుపతి లోని సరోజినీ దేవి రోడ్ లో వున్నా జువైనల్ హెూమ్ లోని ఒక విద్యార్థి పై ఆగయిత్యం పై విచారణ చేయాలనీ హెూమ్ ముందు నిరసన...ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, మహిళాసంఘం జిల్లా కార్యదర్శి నదియా మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రములో రోజు రోజుకి మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఈ మధ్య కొలకత్తా లో జరిగిన సంఘటన మరువకముందే తిరుపతి లో ఒక ప్రభుత్వ పాఠశాల్లో 9వ తరగతి చదువుతూ జువేనల్ హెూమ్‌లో వసతి పొందుతుంది. ఈ నెల 21న తనపై ఆగయిత్యం జరిగిందని తెలిసిన పరిశీలక భవన్ అధికారులు రహస్యంగా ఉంచడం వెనుక ఎంజరుగుతుందని అధికారులని అడగగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం, మాకు సంభందం లేదని నిర్లక్ష్యంగా చెప్పడం చాలా దారుణం అని సంఘటన పైన సమగ్ర విచారణ చేయాలని విద్యార్థులపై నిఘా లేకుండా కేవలం ఎంజిఓస్ ఇచ్చే నిధులకు ఆశపడి నయోమిని విద్యార్థులని వేదిస్తుందని తమ దృష్టికి వచ్చిందని ఈ ఘటన సమగ్ర విచారణ కోసం రేపు జిల్లా ఎస్పీని కలుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నవీన్, ప్రవీణ్, వినయ్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మంజుల పాల్గొన్నారు.

మంత్రి కొల్లు రవీంద్రకు వీడ్కోలు పలికిన రాష్ట్ర అధికార ప్రతినిధి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుమల పర్యటన నిమిత్తం తిరుపతికి విచ్చేసి తిరుగు ప్రయాణమైన రాష్ట్ర ఎక్సైజ్, భూగర్భ గనుల శాఖ మాత్యులు కొల్లు రవీంద్రకు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి ఘనంగా వీడ్కోలు పలికారు. తిరుమల పర్యట నిమిత్తం వచ్చి తిరుగు ప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయంలో వారిని శాలువాతో సత్కరించి విమానాశ్రయం లాంజి నందు వారితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. నూతన మద్యం పాలసీ ప్రజలకు అనుకూలంగా ఉండాలని మంత్రిని కోరారు. అదేవిధంగా నూతన ఉచిత ఇసుక పాలసీ ప్రజలకు ఉపయోగకరంగా పెట్టాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. పలు రాజకీయ అంశాలు, ప్రభుత్వంలో బీసీలకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత, తదితర అంశాల గురించి చర్చించి అనంతరం వీడ్కోలు పలికారు.

శ్రీవారు మెట్టు వ్యాపారస్తుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-చంద్రగిరి: శ్రీవారి మెట్టు వ్యాపారస్తుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జయచంద్ర డిమాండ్ చేశారు. శ్రీవారి మెట్టు వ్యాపారస్తుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ శనివారం వెంకటేశ్వర స్వామి పటాలు నెత్తిన పెట్టుకొని వ్యాపారస్తులు హెూమం చేసారు. గోవిందా గోవిందా అంటూ నినదిస్తూ మా సమస్యను పరిష్కరించండి అని వేడుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్. జయచంద్ర మాట్లాడుతూ నేటికి నాలుగు రోజులు పూర్తవుతున్నా టిటిడి యాజమాన్యం స్పందించకపోవడం బాధాకరమన్నారు. అనేక సార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడం లేదన్నారు. రాత్రింబవలు నిరసన దీక్షలో కూర్చొని దోమలు లెక్కచేయకుండా అనారోగ్యానికి గురవుతున్న టీటీడీ యాజమాన్యం పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. శ్రీవారి మెట్టు మార్గంలో నడుస్తున్న భక్తులకు అండదండలుగా ఉన్న శ్రీవారి మెట్టు వ్యాపారస్తులను దించేయడం సరైన పద్ధతి కాదు అన్నారు. గత 20 సంవత్సరాల నుంచి ఆ మార్గంలో వెళుతున్న భక్తులకు అనేక రూపాలుగా సేవలు చేయడం జరిగిందన్నారు. కాబట్టి మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసారు. వెంకటేశ్వర స్వామి మా మీద మంచి దయ చూపమని ఈవో, జేఈఓకు చెప్పాలని హెూమం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో యుగంధర్, చిట్టిబాబు, మల్లికార్జున, లోకనాథం, చిరంజీవి, నరసింహ, మల్లి, సోను, మొగిలప్ప, రాంబాబు, గణేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

జెబిఆర్ విద్యాసంస్థలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: తిరుపతి జిల్లా పిచ్చాటూరు, మండల కేంద్రంలో కొలువైయున్న ప్రముఖ విద్యాసంస్థ జెబిఆర్ పాఠశాలలో ఆ సంస్థల అధినేత జే.బి.ఆర్ డా. మునిరత్నం ఆధ్వర్యంలో 26న కృష్ణ జయంతి సందర్భంగా ముందుగా ముందస్తు శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జే బి ఆర్ విద్యాసంస్థల ఛైర్మన్ డా బి .మునిరత్నం మాట్లాడుతూ కృష్ణాష్టమి పండుగను హిందుమతస్తులు ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. ఈ పండుగ హిందువుల తరుపున చున్నే భక్తిప్రాపత్తు కార్యక్రమంగా కనిపిస్తుంది. కానీ మా విద్యసంస్థ తరుపున అయితే పిల్లలలోని నైపుణ్యానికి ఒక కొలమానంగా వాళ్ళ యొక్క ఆసక్తికి ఆనందానికి ఉపయోగపడే కార్యక్రమంగా నిర్వహిస్తాము. పిల్లలతో ఉట్టి కొట్టించడం మరియు మ్యూసికల్ చైర్స్ లాంటి కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భూలక్ష్మి, అంకయ్య, ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బొజ్జలపై సీఎం చంద్రబాబు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: అక్రమాలను ప్రజలకు తెలియజేసిన విలేకరిపై బెదిరింపులకు పాల్పడిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగు చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర కార్యదర్శి కల్లుపల్లి సురేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏర్పేడు మండలంలో కొందరు రాజకీయ నేతలు ఇసుక తరలింపులో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారంటూ వచ్చిన వార్తపై ఎమ్మెల్యే బొజ్జల తన రౌడీఇజం చూపిస్తున్నారంటూ మండి పడ్డారు. విలేఖరిని తాటతీస్తానని, ఒళ్లు జాగ్రత్తగా పెట్టుకో, ఇకపై వ్యతిరేక వార్త కనిపిస్తే బాగుండదు, నీ కథ ముగిసినట్లే నంటూ బెదిరించడాన్ని జాప్ యూని యన్ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని కల్లుపల్లి తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఎంతో హుందాగా రాజకీయాలు నడిపి ఇటు ప్రజలకు, అటు మీడియాకు ఎంతో దగ్గరయ్యారని, మొదటిసారి ఎమ్మెల్యే గా ఎన్నికై మూడు నెలలు కాకముందే ఇలా మీడియాకి బెదిరింపులు ఇస్తే ఎవ్వరూ బెదిరిపోరని పేర్కొన్నారు.

టాస్క్ ఫోర్స్ వెల్ఫేర్ క్యాంటీన్ ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఏ ఎస్టీఎఫ్) కార్యాలయం ఆవరణలో ఉద్యోగుల సంక్షేమం కోసం వెల్ఫేర్ క్యాంటీన్‌ను రెడ్ శాండల్ టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ.. టాస్క్ ఫోర్సు అధికారులు, ఆపరేషన్ సిబ్బందితో సమావేశమై ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ టీమ్స్ బాగా పని చేస్తున్నాయని, ఇందులో మరింత ముందుకు వెళ్లడానికి తీసుకోవాల్సిన అంశాలపై సూచనలు చేశారు. క్యాంటీన్ నిర్మాణంలో సహకరించిన సిబ్బంది, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను అభినందించారు. అనంతరం ఎస్పీ శ్రీనివాస్‌తో పాటు రైల్వే కోడూరు, కడప సబ్ డివిజన్ అధికారులతో ఆపరేషన్ల సమర్థవంతంగా నిర్వహించడం గురించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గూడూరు డీఎస్పీ చెంచుబాబు, ఏసీఎఫ్ శ్రీనివాస్ ఆర్ఐలు సురేష్ కుమార్ రెడ్డి, చిరంజీవులు, కృపానంద, సీఐ సురేష్ కుమార్, ఎఫ్ఆర్ఓలు మురళీ కృష్ణ, ప్రేమ, ఆర్ఎస్ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరిస్తా

విశాలాంధ్ర-కార్వేటినగరం: డీ.ఎం.పురం ఉన్నత పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని రిటైర్డ్ టీచర్ సుబ్రమణ్యం తెలిపారు. శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో రూ.5 వేలు విరాళం అందించారు. పాఠశాల ఆవరణలో గల గాంధీజీ, నెహ్రూ, సర్వేపల్లి, అబ్దుల్ కలాం, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, అంబేద్కర్, భారత దేశం,ఆంధ్ర ప్రదేశ్ మరియు గ్లోబు సిమెంట్ నమూనా విగ్రహాలు తయారు చేసి ప్రతిష్టించిన రిటైర్డ్ టీచర్ సుబ్రమణ్యం ను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు బాగా కృషి చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి, సుమతీ, సుబ్రమణ్యం రెడ్డి, చిన్నయ్య చెట్టి, వెంకటరమణయ్య, ఢిల్లి బాబు, వ్యాయమ ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

వీఆర్వో గోవిందు మమ్మల్ని నిలువున ముంచాడు

విశాలాంధ్ర-పలమనేరు: పెంగరగుంట పంచాయతీ విఆర్ఓ గోవిందు దళితు లైన మమ్మల్ని నిలువునా ముంచాడని జంగాలపల్లి గ్రామం దళిత దేవేంద్ర కుటుంబం సభ్యులు శనివారం మీడియాతో తన గోడును వినిపించారు. బాధితులు తెలిపిన వివరాలు మేరకు పెంగర గుంట రెవెన్యూ దాఖల సర్వేనంబర్ 439/1, 636/1డి, 438/1బి ఇవన్నీ కూడా నిమ్నజాతి కండిషన్ భూములు వీటిని అమ్మడానికి గని, కొనడానికి గని అవకాశం లేదని తెలిపారు. మమ్మల్ని మోసం చేసి రిజిస్ట్రేషన్ చేయించుకుని వాటిని సాకుగా చూపుతూ చక్రపాణి, నీలమ్మలు వీఆర్వో గోవిందును అనుకూలంగా మలుచుకుని ఆన్లైన్, పాసుబుక్కులు తెచ్చుకున్నారని ఆరోపిం చారు. తన తాతల ముత్తాతల నుండి ఇప్పటివరకు భూమిని తామే సాగు చేసుకుంటున్నామని అలా అమ్మి ఉంటే ఏరోజైనా చక్రపాణి భూమి సాగు చేసేవాడని, గోవిందు అయినా భూమి సర్వే చేసి తనను విచారించాల్సి ఉండి , ఇవేమీ చేయకుండా వీఆర్వో ఎలా పాసుబుక్కులు చేస్తాడని ప్రశ్నించారు. ఓల్డ్ ఫేర్వెల్ అడంగల్ లో గత వీఆర్వోలు కోర్టు తగాదా ఉందని రాసినా ప్రస్తుత విఆర్ఓ గోవిందు గమనించక పోవడం ఆంతర్యం ఏమిటని నిలదీశారు. ఇది ఇలా ఉన్నప్పటికీ వీఆర్వో గోవిందు ,చక్రపాణి ,నీలమ్మలు తమ బంధువులైనట్లు బాగా రీత్యా, అనువంశికం అని అడంగల్లో నమోదు చేయడం చూస్తుంటే ఏమి ఆశించకుండానే చేశాడా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వీఆర్వో గోవింద్ చేసిన పొరపాట్లు ఒప్పుకొని తమ భూములను తమకే చెందేటట్లు చూడాలని లేనిపక్షంలో తమకు న్యాయం జరిగే వరకూ విఆర్ఓ గోవిందు పై న్యాయ పోరాటం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

గిడుగు రామమూర్తి జయంతి ఉత్సవాల్లో భాగంగా పద్య పఠన పోటీలు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: మండలం లోని కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం గిడుగు వేంకట రామమూర్తి జయంతి ఉత్సవాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పద్య పఠన పోటీలు నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాగ్దేవి అధ్యక్షతన జరిగింది. వేమన, సుమతి వివిధ శతకాల లోని పద్యాలను రాగయుక్తంగా ఆలాపించారు. న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు దిలీప్ కుమార్, లీలారాణి వ్యవహరించిన పద్య పఠన పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవం రోజున బహుమతులు అందుకోనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమా మహేశ్వందిలీప్ కుమార్, విశ్వనాథం, సుబ్రహ్మణ్యం లీలారాణి తదితర ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ అంతరిక్ష వారోత్సవాలు

విశాలాంధ్ర-గూడూరు: చంద్రయాన్-3 విజయవంతమైన సందర్భాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వ నిర్వహిస్తున్న జాతీయ అంతరిక్ష వారోత్సవాల కార్యక్రమం గూడూరులోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో ఘనంగా సాగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన అంతరిక్ష విశేషాల ఫోటో ఎగ్జిబిషన్‌కు మంచి స్పందన వస్తోంది. రెండో రోజు కార్యక్రమంలో భాగంగా డి.ఆర్.డబ్ల్యు కళాశాల విద్యార్థినులచే ప్రత్యేక అవగాహన ర్యాలీని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మన ఆలోచనలే మన విజయాలకు మెట్లుగా నిలుస్తాయని, ఈ నేపథ్యంలో చంద్రయాన్ - 2, చంద్రయాన్ -3లను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని జీవితాన్ని నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. చంద్రయాన్ -2 ల్యాండింగ్ లో వచ్చిన సమస్యలకు కుంగిపోకుండా, అలాంటి సమస్యలను అధిగమించే నూతన ఆలోచనలతో చంద్రయాన్ -3 ఘనవిజయం సాధించామని జీవితం కూడా అలాంటిదే అని పేర్కొన్నారు. మన ఆసక్తులే మన భవిష్యత్తును శాసిస్తాయన్న ఆయన, చదువుతో పాటు సమకాలీన విషయాలు తెలుసుకోవాలని సూచించారు. విద్య అంటే మార్కులు, ర్యాంకులు కాదని, జ్ఞానమే నిజమైన విద్య అని పేర్కొన్నారు. భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి మాట్లాడుతూ, మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. భారత ప్రభుత్వం ఇచ్చిన ఈ సమాచారాన్ని విద్యార్థులు వినియోగించుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయి ఎదగాలని సూచించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని 2024 ఆగస్టు 23న భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతరిక్ష విశేషాల ఫోటో ఎగ్జిబిషన్ ను గూడూరు శాసన సభ్యులు సునీల్ కుమార్ ప్రారంభించారు. రెండు రోజుల్లో గూడూరులోని 20 పాఠశాలలు, కళాశాల విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్ ను తిలకించారు. కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ బోర్డు వద్ద ఫోటోలు దిగేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ఆదివారం వరకూ జరగనున్న ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. రెండో రోజు కార్యక్రమంలో షార్ పూర్వ శాస్త్రవేత్త విశ్వనాథ శర్మ, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ మాధవి, డిఈవో శాంతి, సిడిపిఒ మెహబూబీ, డిఆర్‌డబ్ల్యు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, డి.ఆర్.డబ్ల్యు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

44 లీటర్ల నాటు సారా స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర-గుడిపాల: చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోల్ ఆదేశాల మేరకు ఎస్సై రామ్మోహన్ శనివారం జరిగిన మెరుపు దాడులలో 32 లీటర్ల నాటు సారా స్వాధీనపరుచుకున్నారు, ఎస్సై రామ్మోహన్ వివరాల మేరకు ఇలా ఉన్నాయి గట్రాళ్ల మెట్ట లోని చర్చి వెనక వైపు బెంజిమెన్ అనే వ్యక్తి తన ఇంటి వెనుక వైపు నాటు సారా ప్యాకెట్లు అమ్ముతున్నాడు అనే సమాచారంతో ఎస్సై మరియు వారి సిబ్బందితో వెళ్లి జరిపిన దాడులలో 200 ఎంఎల్ 164 ప్యాకెట్లు సుమారు 32 లీటర్లు స్వాధీన పరుచుకున్నారు. అతనిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు, అదేవిధంగా తిమ్మేపల్లిలో ఉండు ఎడ్విన్ వద్ద 200 ఎంఎల్ 62 ప్యాకెట్లను సుమారు 12 లీటర్లు నాటు సారా స్వాధీనం చేసుకొని ఇతని పైన కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరిగింది, ఈ మెరుపుదాడుల్లో ఎస్సై రామ్మోహన్ తో పాటు తమ సిబ్బంది ఎబినేషన్, జయరాం, మంజునాథ్, సుందరం పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎస్ఐ రామ్మోహన్ మాట్లాడుతూ ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే చట్టారీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చెర్లోపల్లి మీదుగా అడవిలోకి చొరబడుతున్న 10 మంది అరెస్టు

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి అలిపిరి రోడ్డు మార్గం లో చెర్లోపల్లి వద్ద శేషాచలం అడవుల్లో కి ప్రవేశిస్తున్న 10 మందిని అరెస్టు చేయడంతో పాటు వారి నుంచి 7 పిడిలేని గొడ్డళ్లు, వారు ప్రయాణించిన కారు, ఒక మోటారు సైకిల్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ ఐ కె. సురేష్ కుమార్ రెడ్డి కి చెందిన ఆర్ ఎస్ ఐ టీ. విష్ణు వర్ధన్ కుమార్ టీమ్ తిరుపతి అర్బన్ అటవీప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శనివారం ఉదయం అలిపిరి రోడ్డు మీద చెర్లోపల్లి వద్ద కొంతమంది కారులో దిగుతున్నారు. వారిని సమీపించి చుట్టుముట్టగా, వారు ఎర్రచందనం కోసం అడవుల్లోకి వెళుతున్నట్లు తెలిసింది. దీంతో వారిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి 7పిడిలేని గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. వారిని తమిళనాడు తిరువన్నామలై జిల్లా కు చెందిన బాబు (30), బాల మురుగన్ (27), ప్రభు (31), కందస్వామి (24), రమేష్ (30), కృష్ణ మూర్తి (45), మణికంఠ (20), కార్తీ (27), రామ్ కుమార్ (31) రజినీకాంత్ (28)లుగా గుర్తించారు. పారిపోయిన ఒకరి కోసం గాలిస్తున్నారు. వీరిని టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. సీఐ సురేష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

బంగారమ్మ తల్లికి వైభవంగా మహా కుంభాభిషేకం



విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం గ్రామదేవత శ్రీ బంగారం మా తల్లికి ద్వితీయ పుష్కర మహా కుంభాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం గణపతి పూజ పరివార దేవత హోమం, మూర్తి హోమం, మహా పూర్ణాహుతి నిర్వహించి పదం గంటలకు దంపతులకు వేద పండితులు ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి గ్రామాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి కనీసం ఏర్పాటు చేసిన తర్వాత భక్తులపై ఆ నీళ్లు చల్లారు. అనంతరం మధ్యాహ్నం 500 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కే.ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళే, పలువురు పాల్గొన్నారు. అన్నదాని కార్యక్రమంలో ఆర్ రాజశేఖర్, రాజేష్, భూపాల్ సహాయ సహకారాలు అందించారు.

11 మద్యం బాటిళ్లు పట్టివేత

విశాలాంధ్ర-తడ : అధిక రేట్లకు అమ్మేందుకు మోటార్ సైకిల్ పై 11 మద్యం బాటిళ్ల తో వున్న వ్యక్తిని తడ పోలీసులు శనివారము పట్టుకున్నారు . తడ పోలీసుల సమాచారం మేరకు కాదలూరు గ్రామం ఎస్ సీ కాలనీకి చెందిన మునిశేకర్ అనే యువకుడు మద్యం బాటిళ్లను అధిక రేట్లకు అమ్ముకునేందుకు మాంబట్టు సెజ్ లోని అపాచీ పరిశ్రమ ఎదురుగా గల కాలీ ప్రదేశం లో తన మోటార్ సైకిల్ లో 11మద్యం బాటిల్ల తో వుండగా తడ పోలీస్ కానిస్టేబుల్ రాఘవయ్య కు సమాచారం రావడం తో సంఘటనా స్థలానికి చేరుకుని మద్యం బాటిళ్ళ తో వున్న వ్యక్తిని అదుపులో తీసుకొని విచారించగా మునిశేఖర్ మోటార్ సైకిల్ లో 11 క్వార్టర్ మద్యం బాటిళ్లను గుర్తించారు . అధిక రేట్లకు అమ్ముకునేందుకు తెచ్చినట్లు తెలపడం తో నిందితుడిని అదుపులో తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తడ పోలీసులు పేర్కొన్నారు.

మిలటరీ స్కూల్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-తిరుపతి: 2025-26 విద్యా సంవత్సరా నికి ఎంపిక పరీక్ష ద్వారా 6వ తరగతి మరియు 9వ తరగతిలో బాల బాలికలకు అడ్మిషన్ల కొరకు జాతీయ స్థాయిలో జరగనున్న రాష్ట్రీయ మిలటరీ స్కూల్స్ ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చని మరియు దరఖాస్తులకు చివరి తేదీ 19 సెప్టెంబర్ 2024 అని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం ఉచిత పోటీ పరీక్షల సమాచార కేంద్రం అధినేత డాక్టర్ యన్.విశ్వనాథ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రవేశ పరీక్షకు వయసును బట్టి 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు చక్కటి అవకాశం కలదు. మరిని వివరాల కొరకు 86888 88802 / 93999 76999 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

హైవే పనులలో కూలీ మృతి



విశాలాంధ్ర-గుడిపాల: చెన్నై బెంగళూరు జాతీయ ఎక్స్‌ప్రెస్ హైవే పనుల నిమిత్తం గుడిపాల మండ లం అరుల్ పురం వద్ద కొండపైన బండ రాళ్ళు శుభ్రం చేసే పని నిమిత్తం హిటాచి ఆపరేటర్ హిటాచితో పనిచేస్తుండగా హిటాచి పై పెద్ద బండరాయి పడడంతో ఆపరేటర్ అక్కడికక్కడే మృతి, ఆపరేటర్ బలందర్ వయస్సు 24 ఉత్తరప్రదేశ్ లోని రాంపూర్ జిల్లా వాసి గా గుర్తించారు, చనిపోయిన ఆపరేటర్ తమ్ముడు దేవేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామ్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఎల్.వి. రమణ బాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గూడూరు: మైధిలీ హాస్పిటల్ నర్సింగ్ కళాశాల అధినేత ఎల్ వి రమణబాబు జన్మదినం సందర్భంగా పట్టణం లోని మైధిలీ హాస్పిటల్ హాస్పిటల్ అవరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మృదు స్వభావి మంచి వ్యక్తిత్వం కల్గిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ మైధిలి, మన్విత హాసిని, సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో హెచ్ఐవి దూరం

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: ముందస్తు జాగ్రత్తలతో ప్రజలు హెచ్ఐవి బారిన పడకుండా ఉండొచ్చని కోర్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ సుమలత అన్నారు. శనివారం మండలంలోని వెలుగు కార్యాలయం లో "మీకు తెలుసా" హెచ్ఐవి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కోర్ సంస్థ ప్రతినిధి హసీనా మాట్లాడుతూ హెచ్ఐవి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని చాలామంది అవగాహన లేకుండా హెచ్ఐవి బారిన పడుతున్నారని అన్నారు. కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ కండోమ్ ప్రాముఖ్యత, ఎస్ టి ఐ, టీవీ రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. నెరబైలు గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం కోర్స్ సంస్థ ఎన్జీవో వాళ్ల ఆధ్వర్యంలో "మీకు తెలుసా" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కోర్ ప్రతినిధి తులసి మాట్లాడుతూ ముఖ్యంగా కాలేజీ విద్యార్థులు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండడం చాలా ముఖ్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, మహిళా పోలీసులు, ప్రాజెక్టు మేనేజర్ సుమలత, కోర్ సంస్థ ప్రతినిధులు తులసి, విజయలక్ష్మి, హసీనా పాల్గొన్నారు.

శ్రీ కంటి సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గూడూరు: పేదలకు సేవ చేయడంలో శ్రీ కంటి రామ్మోహన్ రావు, రాజ్యలక్ష్మి దంపతులు ముందుంటారని సీనియర్ రోటరీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ఓం సాయి రామ్ వృద్ధాశ్రమం నందు శ్రీ కంటి రామ్మోహన్ రావు, రాజ్యలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల్లో నిర్వహించే సేవ కార్యక్రమాలు లో ముందుంటారన్నారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పధాన్ని అలవరచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, వాసు, బాల రామి రెడ్డి, గిరి బాబు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ ఇంజనీరింగ్ విద్యార్థులు బాహా బాహి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలం సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో ఆవరణంలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ విద్యార్థులు రెండు గ్రూప్లోగా ఏర్పడి మద్యం సేవించి గొడవలకు దిగడం విషయం తెలుసుకున్న నారాయణవనం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను పోలీస్ స్టేషన్లో పిలుచుకొని పుత్తూరు రూరల్ సీఐ భాస్కర్ నాయక్ విద్యార్థి తల్లిదండ్రులకు విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది భవిష్యత్తులో అయినా ఇలాంటి ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యం అప్రమత్తమై విద్యార్థులకు క్రమశిక్షణ అలవారిచే కార్యక్రమాలు నిర్వహించాలిని అదేవిధంగా విద్యార్థులతో ప్రస్తుతం ఉన్న చట్టాలు విద్యార్థినీ విద్యార్థులు ఎలా సభ్య సమాజంలో నడుచుకోవాలో అధికారులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ఆలోచనలో మార్పు తీసుకురావాలని అప్పుడే మత్తు పదార్థాలు తో విద్యార్థులు జాగ్రత్తగా ఉండగలరని దీనిపై యాజమాన్యం చొరవ చూపించి విద్యార్థి జీవితాలకు వెలుగు నింపే విధంగా భవిష్యత్తులో ప్రణాళికలు సిద్ధం చేసి కాలేజీకి స్థానిక ప్రాంతానికి విద్యార్థులోకానికి మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థి తల్లిదండ్రులు ఎన్నో కలలు కనడం తల్లిదండ్రులకి లక్ష్యంగా మారుతుంది అయినా విద్యార్థులు కాలేజీ యాజమాన్యం విద్యార్థులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

విషాదంతో ఇలావంతుని వధ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : మండలంలోని యన్ ఆర్ కమ్మపల్లి మహాభారత ఉత్సవాలలో శనివారం రాత్రి ఇలావంతుని వధ భక్తులకు విషాదం కలిగించింది. అర్చకులు హరి ఆచార్యులు ద్రౌపతి సమేత పాండవులకు శ్రీకృష్ణ పరమాత్మ పరమాత్మునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అరవింద ఆచారి దివంగత అర్చకులు బ్రహ్మర్షి వెంకటనమాచారి శిష్య బృందం గణాచార్యుడు భటాచార్యులు దేవత మొత్తము చక్కగా అలంకరించి ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఇలా వంతుని విగ్రహాన్ని తీర్చిదిద్దారు. కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనున్న నేపథ్యంలో ఎగరోమాలు కలిగిన వీరున్ని ఎవరు బలిస్తే వారికి విజయం ప్రాప్తి స్తుందన్న కారణంగా భీముని కుమారుడు మహాబలవంతుడైన ఇలావంతుడ్ని బలి చేయడానికి సంకల్పించటం,అయితే తానకు మహాసంగ్రామం చూడాలని కోరికగా. ఉందని ఇలావంతుడు తెలపగా, సంగ్రామం జరిగే అన్ని రోజులు మనోనేత్రంతో సంగ్రామం చూసే విధంగా శ్రీకృష్ణుడు ఆశీస్సులు ఇవ్వటం . ఇలావంతుని తల కురుక్షేత్రం జరిగే వైపుకు తిప్పటం. ఇలావంతుని తల్లి ఊలూచి తన కుమారుడి వధను తెలుసుకొని విషాద వదనంతో బాధపడటం వంటి ఘట్టాలను పాత్రధారులు చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా కుటుంబ యన్ ఆర్ కమ్మపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిత్తూరు శ్రీనివాస్ యాదవ్ జయ లక్ష్మీ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పగటిపూట సీతాలక్ష్మి భాగవతారిణి శ్రీకృష్ణ రాయబారం పద్యాలను చక్కగా ఆలాపించారు కురుక్షేత్ర మహా యుద్దాన్ని వీనుల విందుగా వర్ణించారు మహా యోధుడు అభిమన్యుడు పద్మవ్యూహంలో చిక్కుకుని మృతి చెందిన సంఘటనను గానం చేశారు .యోధాను యోధులైన భీష్ముడు, కర్ణుడు ద్రోణుడు,శల్యుడు ,99 మంది కౌరవులు, కౌరవుల 11 అక్షోహిణీల సైన్యం, పాండవ పక్షంలో కొంతమంది మృతి చెందిన సంఘటనలను కథ రూపంలో వివరించారు. రాత్రి శ్రీకృష్ణరాయబారం, కురుక్షేత్ర మహా యుద్ధం, పద్మవ్యూహంలో అభిమన్యుడు మృతి చెందటం యోధానుయోధ లందరూ సంహరించబడ టం,కురు చక్రవర్తి 99 మంది అన్నదమ్ములను పోగొట్టుకొని దుర్యోధనుడు ఏకాకిగా మిగిలిపోవడం వంటి ఘట్టాలను శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి వారు ప్రదర్శించారు.ధర్మకర్త రమేష్ బాబు రవికుమార్ గ్రామ పెద్దలు, ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు. పులమ నాయుడు కండ్రిగకు చెందిన దివంగత దుర్గా నాయుడు కుమారుడు జయచంద్ర నాయుడు, కేశవ నాయుడు కుటుంబ సభ్యులు భక్తులకు మూడు పూటలా అన్న ప్రసాద వితరణ చేశారు.

బంగారు తిరుచ్చి పై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చిన కళ్యాణ వెంకన్న

విశాలాంధ్ర-చంద్రగిరి: ప్రతి శని వారము శ్రీనివాస మంగాపురం లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో లక్ష్మి భూదేవి సమేత స్వామి వారు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తుం డటం ఆనవాయితీ. ఈ శనివారం కూడా కళ్యాణ వెంకన్న బంగారు తిరుచ్చి వాహనంపై ఆసీనులై ఆలయ మాడి వీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ పి. వరలక్ష్మి , సూపరింటెండెంట్ తెనేపల్లి వెంకట స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్జితం ఇనస్పెక్టర్ అనంబట్టు ధన శేఖర్, అర్చకులు కె యన్ రాజు స్వామి, గోపాల భట్టాచార్య సంతాన కృష్ణన్ స్వామీ అధ్యాపక, ఘనాపాటి తిరువెంగాడం పరిచారిక, జమేదార్ మంకు చిరంజీవి భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు వితరణ

విశాలాంధ్ర-పిచ్చాటూరు: తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలం నీరువాయి గ్రామంలో ఉన్న ఎంపీపీ స్కూల్ నందు విద్యార్థులకు స్కూల్ చైర్మన్ శ్రీధర్ నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకున్నట్లయితే ఉన్నత శిఖరానికి చేరుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుగప్రియ వెంకటేష్, టిడిపి సత్యవేడు ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు అరుల్ ప్రకాష్, ఢిల్లీ బాబు, నాగేంద్రబాబు, పెద్దలు ఆరుముగం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-సత్యవేడు: కోల్ కత్తాలో డ్యూటీలో ఉన్న మహిళా ట్రైనీ ఈ డాక్టర్ పై అత్యాచారానికి పాల్పడిన నిందితుడి ను కఠినంగా శిక్షించాలని సత్యవేడులో శనివారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయ కులు నాగార్జున, మురళి మాట్లాడుతూ ప్రాణం పోసి వైద్యుల ప్రాణాలు తీయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు అత్యాచారానికి పాల్పడిన నిందితులు వెంటనే శిక్షించాలన్నారు. దేశంలో రోజురోజుకి పెరిగిపోతున్న మహిళలపై అత్యాచారా లను నియంత్రించి, ప్రత్యేక చట్టాన్ని ఏర్పర్చి వైద్యులకు మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు బాధిత కుటుంబానికి బాసటగా నిలిచి వారిని ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు అనంతరం గాంధీ విగ్రహం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోఎస్సై బ్రహ్మనాయుడు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. రోడ్డు స్థలాన్ని ఆక్రమించి దుకాణాలను నిర్వహిస్తూ ట్రాఫిక్కు అంతరాయం కలిగించిన వారికి హెచ్చరిక లు జారీ చేసి పలువురు దుకాణాలపై కేసులు నమోదు చేశారు. దుకాణాల ముందు పార్కింగ్ చేసే సమయంలో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. ఎవరైనా వ్యాపారస్తులు వారి షాపుల ముందు వాహనాలను నిర్లక్ష్యంచిన మార్జిన్ లోనే వాహనాలు పార్కింగ్ చేయాలని అలా కా కుండా ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి పార్కింగ్ చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

గ్రామ స్వరాజ్య స్థాపనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-గూడూరు: గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ సభలు విజయవంతం కావడం కూటమి ప్రభుత్వ మొదటి విజయమని జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఆపార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు తెలిపారు. గూడూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడు తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలతో చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి జరిగిన 13326 గ్రామసభలు విజయవంతం కావడంతో జాతీయ స్థాయిలో ప్రశంసలు దక్కాయ న్నారు. తమ తమ గ్రామాల సమస్యల పరిష్కారాల కోసం ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో పీఏసీ మోహన్, నాయకులు నాగార్జున ఇమ్రాన్ సాయి కిరణ్ హరి, వంశీ కృష్ణ పాల్గొన్నారు.

అనధికార లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చట్టవిరుద్ధం: కమిషనర్

విశాలాంధ్ర -చిత్తూరు : నగరపాలక సంస్థ పరిధిలో అనధికార, అనుమతి లేని ప్లాట్లు స్థలాలు ఉన్నట్లు గుర్తించామని, వీటిని కొనుగోలు చేయడం చట్ట విరుద్ధమని కమిషనర్ . అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో పలు ప్రాంతాల్లో అనధికారికంగా లేఔట్లను ఏర్పాటు చేసినట్లు గుర్తించామని.. ఎలాంటి అనుమతులు లేకుండా వేసిన లేఔట్లలో స్థలాలు, ఫ్లాట్లు కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు చేయబడవని తెలిపారు. ఇలాంటి స్థలాల్లో భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం జరగదని, మౌలిక సదుపాయాలు కల్పన. రోడ్లు, డ్రైనేజీ, నీటి సరఫరా, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించబడవని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో అనధికార, అనుమతి లేని లేఔట్ల వివరాలను నగరపాలక సంస్థ కార్యాలయం, నగరపాలక సంస్థ అధికారిక సామాజిక మాధ్యమాల్లో పొందుపరిచినట్లు వివరించారు. ఇదే సమయంలో అనధికారికంగా లేఔట్లను వేసి స్థలాలను విక్రయిస్తున్న సంబంధిత స్థల యజమానుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

కాలువల్లో వ్యర్థాలు వేయకండి : నగర మేయర్

విశాలాంధ్ర-తిరుపతి : నగరపాలక పరిదిలో జరుగుతున్న పెద్ద కాలువల్లో పూడికలు పనులు త్వరగా తొలగించాలని ఇంజనీరింగ్, హెల్త్ అధికారులను నగర మేయర్ డాక్టర్ శిరీష ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని జరుగుతున్న చిన్న, పెద్ద మురుగు కాలవల్లో పూడిక పనులను తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష పరిశీలించారు. శనివారం ఉదయం 27వ డివిజన్ పరిధిలోని హెడ్ పోస్ట్ ఆఫీస్, గంగమ్మ గుడి ఆర్చ్ వద్ద కాలవల్లో పూడికలను త్వరగా తొలగించాలని ఇంజనీరింగ్, హెల్త్ అధికారులను ఆదేశించారు. మీడియా తో మేయర్ మాట్లాడుతూ ముందస్తు చర్యలుగా రాబోయే వర్షాకాలం లో ఎక్కడ కాలవల్లో నీరు నిలవకుండా ఉండేందుకు ముందస్తు చర్యలో భాగంగా 90 లక్షల రూపాయల వ్యయంతో నగరపాలక పరిధిలోని చిన్నకాలువలు, పెద్ద కాలువల్లో సీల్ద్ (పూడికలు) వ్యర్థాలు తొలగిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు పాటించాల్సింది విషయం ఏమిటంటే కాలవల్లో వ్యర్థాలు వేయకుండా ఉండాలని కోరారు. ప్రతిరోజు నగరపాలక ఇంటి వద్దకే వాహనాలు వస్తున్నాయని, తడి చెత్త, పొడి చెత్త వేరు వేరు చేసి సిబ్బందికి అందించాలని, అలాగే ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు శానిటరీ సూపర్వైజర్ సుమతి, డి.ఈ.రాజు, సచివాలయ సిబ్బంది గోపాలకృష్ణ, పల్లవి, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో అదనపు ఈవో విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్ :టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి శనివారం తెల్లవారుజామున తిరుమలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ముందుగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2, కృష్ణతేజ సర్కిల్, నారాయణగిరి ఉద్యనవనాల్లోని షెడ్లు, క్యూ లైన్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా టిటిడి అందిస్తున్న సౌకర్యాలపై ఆయన భక్తులకు అవగా హన కల్పించారు. కంపార్ట్మెంట్లలో వడ్డించిన ఉప్మా చాలా రుచికరంగా ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో తాగునీరు, అన్నప్రసాదాలు, పాలు అందించే విధానాన్ని పరిశీలించి, కంపార్ట్మెంట్ల వెలుపల ఉన్న బోర్డులపై భక్తులకు అందించే ఆహార పానీయాలు, సమయాలను పేర్కొనాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కంపార్ట్మెంట్లను నిరంతరం పర్యవేక్షించి ఎక్కడా జాప్యం లేకుండా భక్తులను దర్శనానికి వదలాలన్నారు. వీక్యుసి కంపార్ట్మెంట్ల నుండి భక్తులను దర్శనానికి పంపిన వెంటనే, మరింత మెరుగైన పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కృష్ణ తేజ సర్కిల్ వద్ద భక్తులు క్యూ లైన్ ల లోకి ప్రవేశించే మార్గాల వద్ద కొందరు ప్రైవేటు టాక్సీ, జీప్ డ్రైవర్లు అడ్డంగా పార్కింగ్ చేయడాన్ని గమనించి, డ్రైవర్లను హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి అనధికారిక పార్కింగ్ నివారించేందుకు, స్థానిక పోలీసులతో చర్చలు జరపాలని టీటీడీ విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. అదనపు ఈవో వెంట ఏఈవోలు గంగాధరం, మునిరత్నం, ఇతర అధికారులు ఉన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పంచాయతీరాజ్ సెక్రెటరీ కృష్ణ తేజ ఐఏఎస్ జెడి లక్ష్మీనారాయణ హీరో నాని - ఫ్యామిలీ హీరోయిన్ ప్రియాంక మోహన్ రాఘవ లారెన్స్ వీఐపీ విరామ సమయంలో దర్శించుకున్నారు వీరికి ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

తిరుమలలో నీటి లభ్యతపై అపోహలొద్దు

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యామ్నాయ చర్యలు : టిటిడి ఈవో



విశాలాంధ్ర- తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యామ్నా య ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఈవో జె. శ్యామలరావు చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం ఈవో మీడియాతో మాట్లాడుతూ,ఈ రోజు(24-8-2024) నాటికి తిరుమలలో కుమారధార పసుపుధార, పాపవినాశనం, ఆకాశగంగ మరియు గోగర్భం డ్యామ్‌లలో కలిపి 4,592 లక్షల గ్యాలన్ల నీరు అందుబాటులో ఉంది. తిరుపతి, తిరుమల నీటి అవసరాలకు ఉపయోగపడే తిరుపతిలోని కల్యాణి డ్యాంలో నేటికి 5,608 లక్షల గ్యాలన్ల నీరు అందుబాటులో ఉంది. తిరుపతి, తిరుమలలో ఉన్న నీటిని క్రమ పద్ధతిలో వినియోగించుకోవడం ద్వారా, శ్రీవారి బ్రహ్మోత్సవా లకు అదనపు నీటి అవసరాలతో సహా 130 రోజుల వరకు (అంటే 31-12-2024 వరకు) సరిపోతుంది. .ఆగస్టు 22న తిరుపతి మున్సిపల్ కమీషనర్ మరియు సోమశిల ప్రాజెక్ట్ సూపరి ంటెండింగ్ ఇంజనీర్‌తో చర్చించడమయినది. తిరుపతి మున్సి పల్ కమిషనర్ కల్యాణి డ్యామ్ నుండి 5 (11 లక్షల గ్యాలన్లు) నీటిని అదనంగా సరఫరా చేయడానికి అంగీకరించారు. తద్వారా అదనంగా మరో నెల రోజులు తిరుమల నీటి అవసరాలు తీరుతాయి. కైలాసగిరి రిజర్వాయర్ నుండి మరో 10 యం. ఎల్.డి. నీరు తిరుపతికి సరఫరా కానుంది. అదే విధంగా తిరుపతికి నీటి సరఫరాను పెంచడానికి అదనపు పైప్‌లైన్ వేయడానికి టిటిడి రూ.40 కోట్లు మంజూరు చేసింది. టిటిడి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు మొదటి విడతగా రూ. 5.62 కోట్లను విడుదల చేసింది. అదనపు పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను కోరడమైనది. తద్వారా తిరుపతి నుండి తెలుగు గంగ నీరు తిరుమలకు సరఫరా చేయడానికి వీలవు తుంది. అంతకుముందు ఈవో టీటీడీ ఇంజనీరింగ్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావే శంలో అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సిఈ నాగేశ్వరరావు, ఎస్ ఇ-2 సత్యనారా యణ, ఈఈ (వాటర్ వర్క్స్) సుధాకర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ వెంకటరమరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన డిపిఐఐటి జాయింట్ సెక్రటరీ

విశాలాంధ్ర- సత్యవేడు: కేంద్ర వాణిజ్య, పరిశ్రమ మంత్రిత్వ శాఖ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ డిపిఐఐటి జాయింట్ సెక్రటరీ సంజీవ్ ఐఆంఎస్ శనివారము శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి సాదర స్వాగతం పలుకి, శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. ప్రముఖ ఎయిర్ కండీషనర్ బ్రాండ్ల ఉనికి, బలమైన సరఫరా గొలుసుతో దేశంలో అగ్రగామి కేంద్రంగా శ్రీసిటీ వేగంగా ఎదుగుతోందని చెప్పారు.శ్రీసిటీ అత్యుత్తమ మౌలిక వసతులు,వ్యాపార అనుకూల వాతావరణాన్ని ప్రశం సించిన సంజీవ్, ఇది ఆత్మనిర్భర్ భారత్ చొరవకు చక్కని ఉదాహరణ అని పేర్కొన్నారు. శ్రీసిటీ పర్యావరణ స్నేహపూర్వక విధానాలను కూడా ప్రశం సించారు. ఇవి జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు,సామాజిక-ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహిం చేందుకు కఠినమైన పర్యావరణ ప్రమాణాలను పాటిస్తూ పర్యావ రణాన్ని రక్షించేందుకు రూపొందించబడ్డాయని తెలిపారు.తన సందర్శనలో భాగంగా డైకిన్, అంబర్, ఈ పాక్,బ్లూస్టార్, హవె ల్స్, మాగ్నమ్ తదితర ఎయిర్ కండీషనర్ తయారీ కేంద్రాలను సందర్శించారు. కంపెనీల కార్యకలాపాలను పరిశీలించారు. కొన్ని కంపెనీలు వాటి విస్తరణకు వెళ్లడాన్ని గుర్తించిన ఆయన, ఇది శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను సరైన సాక్ష్యమన్నారు.సందర్శన అనంతరం, సంజీవ్,ఇతర అధికారులతో కలిసి, ఎయిర్ కండీషనర్ తయారీ పరిశ్రమల ప్రతినిధులతో పరస్పర చర్చల్లో పాల్గొన్నారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకం పిఎల్ఐ ముఖ్య లక్షణాలు,ప్రయో జనాలను వివరించి, దీనిని ఉపయోగించుకునేందుకు వారిని ప్రోత్సహించారు. వారు వివిధ ప్రశ్నలకు సమాధానమి చ్చారు.డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఈ సందర్శనపై స్పందిస్తూ, “ సంజీవ్ సందర్శన మనకు ఎంతో ముఖ్యమైనది. ఆయన విలువైన సూచనలు, సల హాలు శ్రీసిటీ మరింత అభివృద్ధికి ఎంతో దోహద పడతాయని” అన్నారు. ఐఆర్ఎంఆర్ఐ రీసెర్చ్ ల్యాబ్ ప్రారంభంఇండియన్ రబ్బరు మెటీరియల్స్ రీసెర్చ్ ఐఆర్ఎంఆర్ఐ ఇన్స్టిట్యూట్ కు సంబందించిన రబ్బరు మరియు టైర్ రీసెర్చ్ ల్యాబ్ ఆర్ టి ఆర్ ఎల్ ప్రారం భోత్సవ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా సంజీవ్ పాల్గొన్నారు. ఐఆర్ఎంఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ రాజ్‌కుమార్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. సెప్టం, డిఆర్‌డిఓ న్యూఢిల్లీ ఛైర్మన్ డాక్టర్ మనోరంజన్ పత్రి అయ్యార్ఎంఆర్ఐ యొక్క పనితీరును ప్రశంసించి, దక్షిణ భారతదేశం లోని పరిశ్రమలకు అవసరాలను తీర్చే రబ్బరు మరియు టైర్ రీసెర్చ్ ల్యాబ్ స్థాపన ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొన్నారు.

సచివాలయానికి దారేది...?

- ఆందోళనలో గ్రామ ప్రజానీకం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు కావాలన్నా, ప్రతి పనికి సచివాలయంతో ముడి పడేవి ధంగా గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయానికి దారేది అంటూ ప్రజలు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. తొమ్మిది ఉప గ్రామాలు కలిగిన సచివాలయానికి దారి లేకపోవడంతో పంచాయతీ ప్రజలు తీవ్ర ఆందోళ నకు గురవుతున్నారు. పాలనను ప్రజల దరికి చేర్చేం దుకు వైసీపీ ప్రభుత్వం సచివాలయ వ్యవ స్థను ప్రవేశపె ట్టింది. మండలంలోని పల్లమాల గ్రామ పంచాయతీ పరిధిలో తొమ్మిది ఉపగ్రామాలతో అత్యధిక జనాభా కలిగిన పం చాయతీగా పేరుగాం చింది. అయితే గత ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అన్న ఉద్దేశం తో గ్రామ సచివాలయాలకు పక్కా భవ నాలు నిర్మించి స్థానిక స్వపరి పాలన లక్ష్యంతో రాజ్యాంగ బద్ధంగా ఏర్పా టు చేశారు. సచివాలయ వ్యవస్థ ప్రజలకు ప్రభు త్వానికి వారధిగా నిలబడే విధంగా ప్రతిష్టా త్మకంగా ఏర్పాటు చేశారు. భవన నిర్మాణంలో ఎలాంటి అవాంత రాలు చోటు చేసుకో కుండా అన్ని హంగులతో కట్టుదిట్టంగా నిర్మాణాలు కొనసాగిన ప్పటికీ సచివాల యానికి వెళ్లడానికి దారిలేని దుస్థితి నెలకొంది. సచివాలయ నిర్మాణంలో భాగంగా మొట్టమొ దటిగా సచివాల యానికి దారి ఏర్పాటు చేసిన తరువాతే నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉండగా ఆనాడు ఆర్భాటంతో నిధులు మిగిలిపోకుండా హడావిడి గా నిర్మాణం చేపట్టారు. దారి కోసం గ్రామానికి చెం దిన వ్యక్తి కొంత భూమి సచివాలయం నిర్మా ణానికి ఉచితంగా ఇచ్చినప్పటికీ దారి ఏర్పాటు లేకపోవ డంతో ముందు భాగంలో ఉన్న స్థలానికి చెందిన వ్యక్తి తన సొంత భవనాన్ని నిర్మించుకోవడానికి తీసిన గోతులు పునాదుల్లోనే నిలిచిపో వడం వలన, సచివాల యానికి వచ్చే వృ ద్ధులు, వికలాం గులు, అర్ధచూపు కలిగిన వారు, గర్భవతులు, అర్జీదారులు వెళ్లాల ంటే ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఏదో ఒక పని సచివాలయముతో ముడి పడి ఉండడంతో కార్యాలయంలోకి వెళ్ల డానికి కాలువ అడ్డుగా ఉండడం తో ప్రజ లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయం ముందు భాగంలో ఉన్న వ్యక్తికి నిర్మాణం చేపట్టిన వారికి మధ్య వివాదం తలె త్తడంతో దారి లేనిస్థితి. దీంతో అధికా రులు ఏమీ చేయలేని పరిస్థి తుల్లో కూడా ఆగస్టు 15వ తేదీన జెండా పండుగ రోజు పునాది గోతిలోనే జెండాను ఎగరవేశారు. జగన్ మానస పుత్రికగా భావించి.. ఉద్యోగ నియామ కాలను పెద్ద ఎత్తున చేపట్టి సర్వాధికా రాలను అప్పగించారు. ప్రజలచే ఎన్నుకోబ డిన స్థానిక సంస్థల ప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మారగా.. ఇప్పటికైనా అధికా రులు స్పందించిసమస్య పరిష్కారంచాలని గ్రామస్తులు కోరు తున్నారు.